# ప్రభాత సమాచారం

ఆదిలాబాద్ Digital Edition

https: epaper.prabhathasamacharam.com

మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్

■ గురువారం । 4 డిసెంబర్ 2025 । ■ 10 పేజీలు




## ప్రజా సంక్షేమాన్ని విస్మరించిన బీఆర్ఎస్

■ సీఎం పర్యటనను విజయవంతం చేయండి ■ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి

# సీఎం సారూ... ఇటు చూడరూ..!



■ ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ

■ మూడు నియోజకవర్గాల నుంచి జన సమీకరణ

■ కోడ్ దృష్ట్యా పట్టణంలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన

■ పంచాయతీ ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులకు అండగా..

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు రద్దు చేసుకున్నారు. ఎన్నికలు లేని పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులతో పాటు శంకుస్థాపన కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. సీఎం పర్యటన ఏర్పాటులను బహిరంగ సభా స్థలికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ముఖ్య సలహాదారు పి సుదర్శన్ రెడ్డి స్థానిక అధికారులకు కలిసి పరిశీలించారు.కాంగ్రెస్ ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. అన్ని నియోజకవర్గాల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తలు సీఎం సభకు తరలి వెళ్ళే అవకాశం ఉంది. అయితే జన సమీకరణకు సంబంధించి ప్రధానంగా ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు పాటు, ఖానాపూర్ నియోజకవర్గంలోని కొన్ని మండలాల నుంచి జనాన్ని తరలించే ఏర్పాట్లు చేశారు.

ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ భోజ్జు పటేల్ ఎమ్మెల్యే గా రెండేళ్ల కాలం పూర్తి చేసుకొన్నారు. ఈ సందర్బంగా బుధవారం కాంగ్రెస్ శ్రేణులు ఆయనకు అభినందనలు తెలిపారు. కేక్ కోసి సంబరాలు జరుపుకొన్నారు. ఎమ్మెల్యే కు శాలువతో సత్కరించారు.







ముఖ్యమంత్రి పర్యటనకు

## మూడంచెల భద్రత



■ 700 మంది సిబ్బందితో భద్రతా చర్యలు

■ 9 సెక్టార్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు

■ హెలిప్యాడ్, సభా వేదిక వద్ద పటిష్ట బందోబస్తు

■ ప్రతీ ఒక్కరిని తనిఖీ చేసి అనుమతించాలి

■ ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

## కమ్మేసిన పొగమంచు..



# ముఖ్యమంత్రి పర్యటనకు మూడంచెల భద్రత



- 700 మంది సిబ్బందితో భద్రతా చర్యలు
- 9 సెక్టార్లుగా విభజించి బందోబస్తు ఏర్పాటు
- హెలిప్యాడ్, సభా వేదిక వద్ద పటిష్ట బందోబస్తు
- ప్రతీ ఒక్కరిని తనిఖీ చేసి అనుమతించాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** జిల్లాలో నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ పోలీసు సిబ్బంది సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం పర్యటనకు మూడంచల భద్రతను ఏర్పాటు చేయడం జరిగిందని, 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్ట బందోబస్తు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సిబ్బందికి సూచించారు. ప్రతీ ఒక్కరు ఎవరికి కేటాయించిన విధులలో వారు సక్రమంగా నిర్వహిస్తూ, అప్రమత్తంగా ఉండాలన్నారు. బందోబస్తు మొత్తాన్ని 9 సెక్టార్లుగా విభజించినట్లు పేర్కొన్నారు. హెలిప్యాడ్, కాన్వాయ్, కాన్వాయ్‌లో బందోబస్తు, రూట్ బందోబస్తు, మీటింగ్ ప్లేస్, ఎంట్రీ పాయింట్స్, ఎగ్జిట్ పాయింట్స్, పార్కింగ్, ట్రాఫిక్, బాంబు స్క్వాడ్ బృందాలు అన్నింటితో 700 మంది పోలీసు సిబ్బందితో పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ముఖ్యంగా పార్కింగ్ విషయంలో టూవీలర్ పార్కింగ్ రామ్ లీలా మైదానం, స్థానిక సైన్స్ డిగ్రీ కళాశాల, ఆటోలు కార్ల పార్కింగ్ ప్రదేశం డైట్ కళాశాల మైదానం. భారీ వాహనాలకు బస్సులకు తిరుమల పెట్రోల్ బంక్ ఎదురు నుండి మావల పోలీస్ స్టేషన్ మీదుగా స్థానిక తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ బాయ్స్ కళాశాల నందు పార్కింగ్ చేయాలని తెలిపారు. అదే విధంగా పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్స్ ఉండనున్నట్లు అంకోలి, తంతోలి గ్రామ ప్రజలు కెఆర్‌కె కాలనీ మావల పోలీస్ స్టేషన్ మీదుగా పట్టణంలోనికి చేరుకోవాలని, ఆర్ఆర్ నగర్ హ్యాండీక్యాప్ కాలనీ ప్రజలు మాల పోలీస్ స్టేషన్ మీదుగా పట్టణంలోనికి చేరుకోవాలని తెలిపారు. ఇద్దరు అదనపు ఎస్పీలు, ఏడుగురు డిఎస్పీలు, 20 మంది సీఐలు, 50 మంది ఎస్ఐలు, 350 మంది కానిస్టేబుల్స్, 60 మంది మహిళా సిబ్బంది,40 స్పెషల్ పార్టీ పోలీసు సిబ్బందిచే సాయుధ పోలీసు సిబ్బందిచే బందోబస్తును ఏర్పాటు చేసి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా పూర్తి చర్యలు చేపట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి కాజల్ సింగ్, బి సురేందర్ రావు, ఏఎస్పి మౌనిక, డీఎస్పీలు శ్రీనివాస్, జీవన్ రెడ్డి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కౌలు రైతుల పంటను పూర్తిగా కొనుగోలు చేయాలి

## బీజేపీ రాష్ట్ర నేత కొయ్యల ఏమాజి



**బెల్లంపల్లి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** రైతులు పండించిన పత్తి పంటను పూర్తిగా కొనుగోలు చేయాలని, తేమ పేరుతో ధరలో కోత పెట్టద్దని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజి డిమాండ్ చేశారు. బుధవారం తాండూరులో జిన్నింగ్ మిల్లులను బిజెపి నాయకులతో కలిసి పరిశీలించారు. రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఇటీవల కాలంలో కురిసిన భారీ వర్షాలకు పత్తి పంట పూర్తిగా రైతులు నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. దిగుబడి రాక పెట్టిన పెట్టుబడి కూడా వెళ్లక రైతులు తీవ్రంగా నష్ట పోయారన్నారు. వ్యవసాయ అధికారులు కౌలు రైతుల పంటను ఎకరానికి నాలుగు క్వింటాలు మాత్రమే కొనుగోలు చేస్తామని చెప్తున్నారని, రైతులు ఆయన దృష్టికి తీసుకొచ్చారు. రైతుల మొత్తం పంటను కొనుగోలు చేయాలని, ప్రైవేటు వ్యాపారులకు అమ్మితే రూ. 6500 మాత్రమే చెల్లిస్తున్నారని, దీంతో రైతులు తీవ్రంగా నష్ట పోతున్నారని అన్నారు. సీసీఐ, మార్కెటింగ్ శాఖ అధికారాలతో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పులగం తిరుపతి, శేషగిరి రావు, మండల అధ్యక్షులు భరత్ కుమార్, కృష్ణ దేవరాయలు, పుట్ట కుమార్, జిల్లా కౌన్సిల్ సభ్యులు శ్రవణ్ కుమార్, నర్సింగ్, తదితరులు పాల్గొన్నారు.



# దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

## అదనపు కలెక్టర్ శ్యామల దేవి

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** దివ్యాంగుల్లో లోపాలను ఎత్తి చూపకుండా వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందించాలని అదనపు కలెక్టర్ శ్యామల దేవి అన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. బుధవారం స్థానిక జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యంగుల దినోత్సవ వేడుకలకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.దివ్యంగుల్లో లోపాలను ఎత్తి చూపకుండా వారిలో ఆత్మ విశ్వాసాన్ని నింపి అన్ని రంగాల్లో రాణించేలా ప్రోత్సాహం అందించాలన్నారు. ముందుగా చిన్నారులకు కేక్ కట్ చేసి తినిపించారు. దివ్యంగులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆహుతులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, దివ్యంగులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా అధికార యంత్రాంగం అన్ని చర్యలు తీసుకుంటుందని, వారిలోని లోపాలను ఎత్తి చూపకుండా సరైన మార్గంలో ప్రోత్సహిస్తే అద్భుత్రాలు సృష్టిస్తారని అన్నారు. ఇటివల కట్ట సింహాచలం అనే అంధ దివ్యంగుడు ఐఏఎస్ సాధించిన విషయాన్నీ గుర్తు చేస్తూ, ఆయనను ఆదర్శంగా తీసుకుంటూ దివ్యంగులు ఉన్నతంగా రాణించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి మిల్కా, ఎస్సీ కార్పొరేషన్ ఈడి మనోహర్, డిప్యూటి డీఎంహెచ్ఓ డాక్టర్ సాధన, అధికారులు, దివ్యంగులు, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో విద్యార్థులకు పతకాలు

**జన్నారం, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో కామారెడ్డి జిల్లా జుక్కల్ జరిగిన రాష్ట్రస్థాయి అండర్- 14 బాలబాలికల రేజ్లింగ్ పోటీలలో జిల్లా పరిషత్ ఇంధన్‌పల్లి విద్యార్థులు అత్యంత ప్రతిభ కానభరించి మూడు కాంస్య పతకాలు సాధించారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేందర్, తిరుపతి తెలిపారు. వివిధ విభాగాలలో విద్యార్థులు సహస్ర, అభిరామ్‌లు రాష్ట్రస్థాయిలో తృతీయ స్థానం సాధించారు.



# తెలంగాణ అభివృద్ధి మా లక్ష్యం

## పెద్దపల్లి ఎంపీ వంశీకృష్ణ



**మంచిర్యాల, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** తెలంగాణ అభివృద్ధి మా లక్ష్యం అని, రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ప్రధానమంత్రి మోదీని రావాలని కోరామని పెద్దపల్లి వంశీకృష్ణ తెలిపారు. బుధవారం ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం తో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సహా కేంద్ర మంత్రులను తెలంగాణకు రావాలని ఆహ్వాన అందించామని తెలిపారు. డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ భారత్ ఫ్యూచర్ సిటీలో జరుగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు హాజరుకావలసిందిగా ఆహ్వానించారు. పార్లమెంట్‌లో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, రైల్వే, ఐటీ, సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్, గృహనిర్మాణ, పట్టణాభి వృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ తో విడివిడిగా సమావేశమై సమ్మిట్ ఆహ్వాన పత్రాలను అందించారు. సమ్మిట్‌లో ఆవిష్కరించనున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్, రాష్ట్ర మౌలిక వసతుల అభివృద్ధి, పెట్టుబడి అవకాశాలు, పరిశ్రమల విస్తరణ, భవిష్యత్ ప్రాధాన్యత అంశాలపై విశ్లేషణాత్మక చర్చ జరుగుతుందని వంశీ తెలిపారు. ఈ గ్లోబల్ సమ్మిట్ తెలంగాణ అభివృద్ధి దిశలో ఒక ప్రధాన మైలురాయిగా నిలుస్తుందని, రాష్ట్ర భవిష్యత్ ప్రగతికి కేంద్ర, రాష్ట్ర సమన్వయం అత్యంత కీలకం అని ఎంపీ గడ్డం వంశీకృష్ణ తెలిపారు.

# మహారాష్ట్ర తడోబా నుండి కాగజ్‌నగర్ డివిజన్‌కు పులుల వలస

**పెంచికల్‌పేట, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా పెంచికలపేట మండలంలో పులి సంచరిస్తుంది. పెంచికలపేట రేంజ్ పరిధిలోని ఒడ్డు గూడ. గ్రామ సమీపంలోని పెద్ద ఒడ్డున పెద్దపులి అడుగుజాడలను అటవీ అధికారులు గుర్తించారు. పులి సంచరించడంతో పెంచికలపేట మండలం లో ప్రజలు భయాందోళన చెందుతున్నారు. పత్తి తీసేందుకు ప్రజలు గుంపులు గుంపులుగా వెళ్లాలని, అటవీ అధికారులు తెలిపారు. ఇటీవల బెజ్జూరు రేంజ్ పరిధిలోని కృష్ణ పెల్లి వాగు సమీపంలో పులి కద కదలికలను గుర్తించారు. పులులు మహారాష్ట్ర తడోబా ప్రాంతం నుంచి కాగజ్‌నగర్ ఆటో డివిజన్ పరిధిలోనిబెజ్జూర్ రేంజ్ నుండి పెంచికలపేట రేంజ్ వైపు సంచరిస్తున్నట్లు అటవీ అధికారులు తెలిపారు. బెజ్జూర్ రేంజ్‌లో పులులను గుర్తించేందుకు అట అధికారులు కెమెరాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.



# మత్స్య సంపద పెంపుపై దృష్టిసారించాలి



## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ప్రభుత్వం మత్స్యకారులకు ఉచితంగా చేపపిల్లలను పంపిణీ చేస్తోందని, చేపపిల్లలను పంపిణీ చేయడమే కాకుండా ఆ చేపలను పట్టుకునేందుకు మత్స్యకారులకు వలలు, తెప్పలు ఇవ్వడంతో పాటు చేపలను నిల్వ చేసేందుకు ఐస్‌బాక్సులు, వాటిని విక్రయించేందుకు ద్విచక్ర వాహనాలు, ఫోర్‌వీలర్ వాహనాలు సైతం రాయితీపై మంజూరు చేస్తూ మత్స్యకారులకు అండగా నిలుస్తుందని నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. బుధవారం ద్యాంగాపూర్ గ్రామంలోని చెరువులో చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, మత్స్యకారులు మత్స్య సంపదవల్ల ఆర్థికంగా బలపడవచ్చు అని అన్నారు. విడుదల చేసిన చేప పిల్లలు, సరైన సైజుకు రాగానే, చేపలను పట్టి విక్రయించి లాభాలు పొందాలని ఆశించారు. ఈ చేప పిల్లల విడుదల కార్యక్రమంలో ఏడి ఫిషరీస్ రాజనర్సయ్య, తాసిల్దార్ ప్రభాకర్, మత్స్యకారులు, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## దివ్యాంగుల దినోత్సవ వేడుకలు

**లోకేశ్వరం, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
లోకేశ్వర మండల కేంద్రంలో అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవాన్ని, లోకేశ్వర మండల దివ్యాంగులు ఘనంగా నిర్వహించుకున్నారు. దివ్యాంగులు అందరూ సమావేశం ఏర్పాటు చేసుకొని, కేకును కట్ చేసి ఒకరికొకరు శు భాకాంక్షలు తెలియజేసుకున్నారు. దివ్యాంగుల అందరూ లోకేశ్వరం మండల అధ్యక్షుడు నరసింహ స్వామిని ఘనంగా శాలువాతో సత్కరించి, శు భాకాంక్షలు తెలియజేశారు. దివ్యాంగుల మండల అధ్యక్షుడు నరసింహస్వామి మాట్లాడుతూ... దివ్యాంగులందరూ ఐక్యమత్యంతో ముందుకు వెళ్లాలని, అంగవైకల్యం శారీరానికి మాత్రమే ఆలోచనకు కాదని మానసికంగా దృఢత్వం కలిగి ఉండాలని మనోవేదనకు గురి కాకూడదని, గట్టి ధైర్యంతో జీవిత పోరాటం చేస్తూ ముందుకెళ్లాలని ఈ సందర్భంగా నరసింహస్వామి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో లోకేశ్వర మండల అధ్యక్షుడు పేరంబుదూరు నరసింహస్వామి, మెండే సుధాకర్, మండల ఉపాధ్యక్షుడు పత్తిరెడ్డి సునిల్, ప్రధాన కార్యదర్శి చెవిటోళ్ల పోశెట్టి, సహాయ కార్యదర్శి లోకేందర్, సలహాదారుడు కార్తీక్ రావు పాల్గొన్నారు.

## మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో రగ్గుల పంపిణీ



**లోకేశ్వరం, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
భయంకరంగా చలి మనం ఇంట్లో ఉండి అన్ని కిటికీలు మూసుకొని ఇంకా రెండు రగ్గులు కప్పుకున్న ఆగని చలితో ఉక్కిరిబిక్కిరి అయితాము కానీ నిరుపేదలైన వీరు బహిరంగ ప్రదేశంలో చిన్నగా గుడిసెలు వేసుకొని చంటి పిల్లలతో ఈ భయంకరమైన చలిలో ఎలా నిద్రిస్తున్నారో ఆలోచిస్తేనే భయంకరంగా ఉంటుంది వీరి బాధను తెలుసుకొని నర్సాపూర్ మండల్ ఆర్లి ఎక్స్ రోడ్ వద్ద గుడిసెలు వేసుకొని ఉన్నా నిరుపేదలకు దాతలు సుబ్బలక్ష్మి మరియు మధుసూదన రెడ్డి ఆర్థిక సహాయంతో మా అమ్మ నాన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో చైర్మన్ యం ఆంజనేయులు దాదాపు 30 మందికి రగ్గులను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మా మిత్రులు శ్రీనివాస్, సాయన్న గారు కళ్యాణ్, తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు క్రీడా పోటీలు

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ మండలం చిట్యాల గ్రామంలోని భవిత కేంద్రంలో ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన నిర్మల్ రూరల్ మండల విద్యాశాఖాధికారి పద్మ వెంకటేష్ మాట్లాడుతూ, దివ్యంగా విద్యార్థులను ప్రతి రోజు భవిత సెంటర్ కు పంపాలని, ప్రత్యేక శిక్షణ పొందిన ఐఆర్పిలు, వారిని సాధారణులుగా తీర్చి దిద్దే అవకాశం ఉందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వహీద్, సంతోష్, వజ్రమాల, ఐఈఆర్ శ్రీనివాస్ పోషకులు పాల్గొన్నారు.

# జాతీయ రహదారిపై ఉన్న గుంతలను వెంటనే పూడ్చాలి




## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జిల్లా పరిధిలో జాతీయ రహదారుల్లో ఏర్పడ్డ గుంతలను వెంటనే పూడ్చివేయాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రహదారుల మరమ్మత్తులపై జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఈ వర్షాకాలం కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జిల్లా పరిధిలో పలు రహదారులు దెబ్బతిన్నాయని, వాటిని వెంటనే మరమ్మత్తులు చేయాలని తెలిపారు. జాతీయ రహదారులపై ఏర్పడ్డ గుంతలను త్వరితగతిన పూడ్చాలని పేర్కొన్నారు. జిల్లాలో జాతీయ రహదారులు, రోడ్ల మరమ్మత్తులకు సంబంధించి ప్రత్యేక డ్రైవ్ కొనసాగుతుందని వివరించారు. ప్రజలు తమ నివాస ప్రాంతాలలో గాని, ఇతర ప్రాంతాలలో గాని రోడ్లపై గుంతలు, దెబ్బతిన్న రోడ్లు గుర్తిస్తే వెంటనే తాము రూపొందించిన క్యూఆర్ కోడ్ ద్వారా, ఆయా రోడ్లకు సంబంధించిన ఫోటోలను వివరాలతో సహా పంపాలని చెప్పారు. రోడ్ల మరమ్మతుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామని వివరించారు. రోడ్ల మరమ్మత్తుల ద్వారా ప్రజలకు సౌకర్యవంతమైన రవాణాను అందుబాటులోకి తీసుకు రాగలుగుతామని చెప్పారు. దీని ద్వారా ప్రమాదాలను నియంత్రించవచ్చునని తెలిపారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జాతీయ రహదారి సంస్థ, ఇంజనీరింగ్ శాఖల అధికారులు సుభాష్ బాబు, మల్లారెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలి

### మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్

**కన్నెపల్లి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాల పరిశీలనలో జాగ్రత్త వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని కన్నెపల్లి మండలంలోని జనకాపూర్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను బెల్లంపల్లి సబ్ కలెక్టర్ మనోజ్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అనంతరం మండల కేంద్రంలో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను మండల తహసిల్దార్ రామ్ చందర్, మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ లతో కలిసి సందర్శించారు. ప్రజలకు వేగవంతమైన, మెరుగైన వైద్య సేవలను అందించేందుకు ప్రభుత్వం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేస్తుందని, ఈ క్రమంలో పనులు త్వరగా పూర్తిచేసే విధంగా అధికారులు పర్యవేక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో

# పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు



**మంచిర్యాల, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో జిల్లాలో పోలింగ్ కార్యచరణ ప్రకారం సెలవులు ఖరారు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. పోలింగ్ ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, స్థానిక సంస్థలు, ప్రభుత్వ సంస్థలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవుగా ప్రకటించడం జరిగిందని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనుకునే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులకు, సేవల అత్యవసరతకు లోబడి ఆ రోజు కార్యాలయానికి ఆలస్యంగా హాజరు కావడం / కార్యాలయం నుండి త్వరగా వెళ్లడం / తక్కువ వ్యవధి గైర్హాజరు విధానాన్ని ఉపయోగించుకునే అవకాశం కల్పించబడుతుందని తెలిపారు. ఎన్నికల కోసం ఉపయోగించబోయే ప్రజా భవనాలు, విద్యా సంస్థల భవనాలు, ఇతర భవనాలకు పోలింగ్ రోజు ప్రభుత్వ సెలవు , పోలింగ్ రోజుకు ముందు రోజు స్థానిక సెలవుగా పరిగణించబడుతుందని, దండేపల్లి, హాజీపూర్, జన్నారం, లక్షెట్టిపేట మండలాలకు ఈ నెల 10వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 11వ తేదీ (పోలింగ్ రోజు), బెల్లంపల్లి, భీమిని, కన్నెపల్లి, కాసిపేట, నెన్నెల, తాండూర్, వేమనపల్లి మండలాలకు ఈ నెల 13వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 14వ తేదీ (పోలింగ్ రోజు), భీమారం, జైపూర్, చెన్నూరు, కోటపల్లి, మందమర్రి మండలాలకు ఈ నెల 16వ తేదీ (పోలింగ్ ముందు రోజు స్థానిక సెలవు దినం), 17వ తేదీ (పోలింగ్ రోజు) లలో సెలవు దినంగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. తెలిపారు. ప్రకటించిన ప్రాంతాలలోని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/సంస్థల ఉద్యోగులు తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలింగ్ రోజు స్థానిక సెలవు ప్రకటించబడిందని తెలిపారు. ఎన్నికలు జరుగుతున్న ప్రాంతాల్లో ఉన్న సంబంధిత అధికారులు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలు/వ్యాపార/పరిశ్రమ యాజమాన్యాలు తమ ఉద్యోగులు ఓటు హక్కును వినియోగించు కునేందుకు పై పేర్కొన్న రోజులను వేతనంతో కూడిన సెలవుగా ప్రకటించాలని తెలిపారు.

# నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలి






## మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

**బెల్లంపల్లి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** రాష్ట్రంలో 2వ సాధారణ పంచాయతీ ఎన్నికల నిర్వహణలో నామినేషన్ పత్రాలను నిబంధనలకు లోబడి పరిశీలించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. బుధవారం జిల్లాలోని బెల్లంపల్లి మండలంలోని బూదకుర్ద్, చాకేపల్లి గ్రామాలకు బూదకుర్ద్ గ్రామపంచాయతీలో నామినేషన్ల పరిశీలన ప్రక్రియను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ మాట్లాడుతూ నామినేషన్ ప్రక్రియలో అభ్యర్థులు సమర్పించిన పత్రాలను ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి క్షుణ్ణంగా పరిశీలించాలని, రిజిస్టర్లను సక్రమంగా నిర్వహించాలని తెలిపారు. నామినేషన్ ప్రక్రియ నుండి ఎన్నికల ఫలితాలు ప్రకటించే వరకు ఎన్నికల నోటిఫికేషన్, నామినేషన్, నామినేషన్ల పరిశీలన, పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితా, పోస్టల్ బ్యాలెట్ పంపిణీ, ఫోటో ఓటర్ స్లిప్పుల పంపిణీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్, పోలింగ్ కేంద్రాలలో ఏర్పాట్లు, ఓటింగ్ నిర్వహణ ప్రక్రియ, ఫలితాలు వంటి ప్రతి అంశంపై అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నామినేషన్లు పరిశీలించి అర్హులు, అనర్హుల జాబితా పూర్తి వివరాలతో రూపొందించాలని తెలిపారు. ఎన్నికల గుర్తుల కేటాయింపులో జాగ్రత్త వహించాలని, విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. అంతకు ముందు బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించి విద్యాలయం పరిధిలో చేపట్టిన అదనపు గదుల భవన నిర్మాణ పనులను పరిశీలించారు. ఈ క్రమంలో చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.



### రైతుల బకాయిలు చెల్లించాలని

## సుదర్శన్ రెడ్డికి వినతి

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లాలో పీఏసీఎస్, ఎఫ్ఏసీఎస్, మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో కొనుగోలు చేసిన మొక్కజొన్న బకాయిలు విడుదల చేయాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు, బోధన్ ఎమ్మెల్యే పి. సుదర్శన్ రెడ్డికి నిర్మల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ కూచాడి శ్రీహరి రావుతో కలిసి బుధవారం జిల్లా కలెక్టరేట్ లో వినతి పత్రం అందజేశారు. రైతుల నుంచి కొనుగోలు చేసిన మొక్కజొన్నకు సంబంధించి రూ. 20 కోట్లు బకాయి చెల్లింపులు పెండింగ్ లో ఉన్నాయని పేర్కొన్నారు. వెంటనే విడుదల చేయాలని కోరారు. స్పందించిన సుదర్శన్ రెడ్డి సీఎం పేషిలో మాట్లాడి రైతుల ఖాతాల్లో వారం రోజుల్లో డబ్బులు జమ అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.

## వినతి పత్రం అందజేత




**లక్షెట్టిపేట, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** పీఆర్టీయూ టీఎస్ లక్షెటిపేట ఆధ్వర్యంలో బుధవారం ఎంఈఓ శైలజకు వినతి పత్రం అందజేశారు. 2024లో నిర్వహించిన తెలంగాణ రాజకీయ, ఆర్థిక, ఉపాధి, విద్యాకుల(ఎస్.ఈ.ఈ.ఈ.ఫీ.సీ) సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు సెలవు రోజుల్లో పని చేసినందుకు గాను సీసీఎల్ఎస్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లక్షెట్టిపేట పీఆర్టీయూ గౌరవాధ్యక్షుడు వేణుగోపాల్, అధ్యక్షుడు జే.తిరుపతి, కార్యదర్శి రవీందర్, సభ్యులు కృష్ణకాంత్ పాల్గొన్నారు.

## మహనీయుల జయంతి వేడుకలు

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** శ్రీ సరస్వతి శిశుమందిర్ బుధవార్ పేట్ పాఠశాలలో డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్ జయంతి, ఖుదిరాం బోస్ జయంతి ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో విద్యార్థులు ఉపన్యాసాలు ఇచ్చారు. అనంతరం పాఠశాల ప్రధానాచార్యులైన కొండూరు నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, కుదిరాంబో అనంతరం ప్రాధానోపాధ్యాయులు నరేష్ మాట్లాడుతూ డాక్టర్ బాబు రాజేంద్రప్రసాద్, ఖుదిరాం బోస్ సేవలు ఘన నియమని తెలియజేశారు. భారత రాజ్యాంగ రూపకర్త బాబు రాజేంద్రప్రసాద్ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# చట్ట సభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల కోసం నిరసన




**మంచిర్యాల, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** పార్లమెంటు సమావేశాలలో బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టి, చట్టసభలలో బీసీలకు 50 శాతం రిజర్వేషన్ల బిల్లు పెట్టి అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జాతీయ బీసీ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో బుధవారం మంచిర్యాల ఐబి చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం దగ్గర నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశానికి స్వాతంత్రం వచ్చి 79 సంవత్సరాలు అవుతున్నా బీసీలకు చట్టసభలలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం బాధాకరమన్నారు. దేశ జనాభాలో 10 శాతం లేని అగ్రకులాలే దేశాన్ని, రాష్ట్రాన్ని 79 సంవత్సరాలుగా పాలిస్తున్నారనీ, ఇదేనా ప్రజాస్వామ్యం, ఇదేనా సామాజిక న్యాయం అని ప్రశ్నించారు. పార్లమెంట్ లో ప్రాతినిధ్యం వహిస్తున్న 36 రాజకీయ పార్టీల నుంచి 32 పార్టీలు బీసీ రిజర్వేషన్ బిల్లుకు అనుకూలంగా ఉన్నాయన్నారు. 9 రాష్ట్ర ప్రభుత్వాలు అసెంబ్లీ తీర్మానం చేసి కేంద్రానికి పంపినప్పటికీ బీసీ బిల్లు ఎందుకు ప్రవేశపెట్టడం లేదని బిజెపి ప్రభుత్వం బీసీ సమాజానికి చెప్పవలసిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గుమ్మల శ్రీనివాస్, బీసీ నాయకులు గజెల్లి వెంకటయ్య, షాకపూరి భీమ్సేన్, ఆరెందుల రాజేశం, అంకం సతీష్, చలిమల అంజయ్య, అంకం సతీష్, పెద్దపల్లి సూరయ్య, రాజన్న చారి, శెట్టిపల్లి గట్టయ్య, ధర్మాజీ, మల్లేష్ పాల్గొన్నారు.



## ప్రభుత్వ సలహాదారుకు సన్మానం

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కలెక్టరేట్‌లో ప్రభుత్వ సలహాదారులు సుదర్శన్ రెడ్డి బుధవారం జిల్లా కాంగ్రెస్ నేతలు కలిసి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీహరి రావు మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమారెడ్డి నిర్మల్ జిల్లా మైనారిటీ నాయకులు, తదితరులు సన్మానం చేశారు. నేడు ఆదిలాబాద్‌లో నిర్వహించనున్న సీఎం రేవంత్ రెడ్డి సభకు నిర్మల్ జిల్లా నుంచి భారీ సంఖ్యలో నాయకులు కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని సుదర్శన్ రెడ్డి సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మైనారిటీ అధ్యక్షులు మెమన్, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిన్నూ,మైనారిటీ పట్టణ అధ్యక్షులు మతీన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ యాదవ్ నిర్మల్ నియోజకవర్గ యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు అర్షద్, అల్తాఫ్ అహ్మద్ కీజర్, నవీద్ తదితరులున్నారు.

## తెలుగు మహాసభల్లో నిర్మల్ కవులు

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** ఆంధ్రప్రదేశ్‌ని గుంటూరు జిల్లాలో బుధవారం నుంచి మూడు రోజులపాటు నిర్వహించే తెలుగు మహాసభల్లో నిర్మల్ జిల్లాకు చెందిన పలువురు కవులు కళాకారులు రచయితలు పాల్గొన్నారు. నిర్మల్ తెలుగు సాహిత్యాన్ని ఈ మహాసభలో వివరించనున్నట్టు జిల్లా కవులు బి వెంకట్ సాయినాథ్ శ్రీనివాస్ కడారి దశరథ్ పోతున్న సంధ్య తదితరులు పేర్కొన్నారు.



# శ్రీకాంతాచారి ప్రాణత్యాగం చిరస్మరణీయం



**కుభీర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** తన ప్రాణ త్యాగంతో తెలంగాణ మలిదశ ఉద్యమానికి ఊపిరి పోసిన అమరుడు శ్రీకాంతా చారి చిరస్మరణీయుడని బీఆర్ఎస్ ముధోల్ నియోజకవర్గ సమన్వయ సమితి సభ్యుడు డాక్టర్ కిరణ్ కొమ్రేవార్ అన్నారు. బుధవారం నిర్మల్ జిల్లా కుబీర్ మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శ్రీకాంతాచారి వర్ధంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా కొమ్రేవార్ మాట్లాడుతూ.. మలిదశ ఉద్యమంలో తొలి అమరుడు శ్రీకాంత్ స్వరాష్ట్ర సాధన కోసం అప్పటి కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ తెలంగాణ పట్ల అవలంభిస్తున్న విధానాలకు మనస్థాపానికి గురై తన ప్రాణాలతోనైనా తెలంగాణ రాష్ట్రం సిద్ధిస్తుందేమోనని ప్రాణం త్యాగం చేసిన త్యాగధనుడని కీర్తించారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకుడు పుప్పాల పిరాజి, మండల పార్టీ అధ్యక్షుడు ఎన్నిల అనిల్, వైస్ ఎంపీపీ మోహియోద్దీన్, బీఆర్ఎస్ నాయకులు సంజీవ్ పాల్గొన్నారు.

# తూర్పు జిల్లాలో కాంగ్రెస్ అభ్యర్థుల 'పంచాయితీ'

**బెల్లంపల్లి ఎమ్మెల్యే ఇలాకాలో మంచిర్యాల ఎమ్మెల్యే పాగా**

**తనవర్గం కాంగ్రెస్ అభ్యర్థులను ప్రకటించిన ప్రేమ్‌సాగర్ రావు సోదరుడు సత్యపాల్ రావు**

**బెల్లంపల్లి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఇలాకాలో మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు పాగా వేశారు. ప్రేమ్ సాగర్ సోదరుడు, దేవాపూర్ సిమెంట్ కంపెనీ గుర్తింపు సంఘం అధ్యక్షుడు కొక్కిరాల సత్యపాల్ రావు తన వర్గం కాంగ్రెస్ అభ్యర్థులను అధికారికంగా ప్రకటించి ప్రత్యర్థి ఎమ్మెల్యే వినోద్ వర్గానికి సవాల్ విసిరారు. ఈ పరిణామం ఒకింత బెల్లంపల్లి ఎమ్మెల్యే వర్గానికి ఇబ్బందయ్యే విషయమే. ఈ మేరకు కాసిపేట మండలంలో ధర్మారావుపేటలో మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సొంత గ్రామంలోని నివాసంలో తన సోదరుడు కొక్కిరాల సత్యపాల్ రావు సమావేశం బుధవారం నిర్వహించి తన కాంగ్రెస్ వర్గం అభ్యర్థులను ప్రకటించారు. అసలైన కరుడుగట్టిన కాంగ్రెస్



వాదులమని, తమ కాంగ్రెస్ అభ్యర్థులను అందరిని గెలిపించుకుంటామని స్పష్టం చేశారు. మొత్తం 13 మంది సర్పంచ్ అభ్యర్థులను ప్రకటించారు. పెద్దనపల్లి వేముల కృష్ణ, దేవాపూర్ రాయి సిడం రాందాస్, గట్రావ్‌పల్లి మెస్రం విమల, మల్కెపల్లి కొట్నాక రఘు, ధర్మారావుపేట జుగునాక రాధ(ఏకగ్రీవం), కొండాపూర్ ఒల్లపు శైలజ, మద్దిమాడ భీమిని మాధవి లత, మామిడిగూడ భూక్య సౌజన్య, లంబాడితాండ(కే) బోడ బలరాం, రొట్టెపల్లి ఆత్రం కళావతి, వెంకటాపూర్ ఆడె శంకర్, సోనాపూర్ మహేందర్, కోమటిచేను జాడి శంకర్‌లను ప్రకటించారు. అందరినీ గెలిపించుకొని తమ సత్తా చాటుతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిద్ధం తిరుపతి, మాజీ ఎంపీటీసీ పర్వతి మల్లేష్, శేఖర్ రావు, కనక రాజు, ఎంబడి కిషన్, కూకట్ల దేవేందర్, చారి, అనంత రావు తదితరులు పాల్గొన్నారు.



## సీఎం దిష్టి బొమ్మ దహనం

**బెల్లంపల్లి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
సీఎం చేసిన వ్యాఖ్యలకు నిరసనగా బిజేపి  పట్టణం కమిటీ ఆధ్వర్యంలో బుధవారం సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. బెల్లంపల్లి కాంట అంబేద్కర్ చౌరస్తా వద్ద బిజెపి శ్రేణులు సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు. సీఎంరేవంత్ రెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి పట్టణ అధ్యక్షులు దార కళ్యాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యల ఏమాజీ, జిల్లా ఉపాధ్యక్షులు కోడి రమేష్,జిల్లా కార్యదర్శి రాచర్ల సంతోష్ కుమార్ జిల్లా కౌన్సిల్ సభ్యులు శనిగారపు శ్రావణ్ సీనియర్ నాయకులు దూది ప్రకాష్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యదర్శి కోడి సురేష్, కళ్ళేపల్లి నవీన్ ఎస్సీ మోర్చా జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎరుకల నర్సింగ్ మహిళా మోర్చా జిల్లా నాయకులు నల్లుల సంగీత పట్టణ ఉపాధ్యక్షులు సల్లం సుమలత ఎర్రోజు శ్రీనివాస్ చింతకింది లావణ్య రాజేశ్వరి కోదాటి కళావతి సోషల్ మీడియా కన్వీనర్ తోటపల్లి ఓం సాయి హరీష్ బాబా పాల్గొన్నారు.

## వాంకిడిలో కారు ప్రమాదం

**వాంకిడి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
వాంకిడి మండలం గణేష్‌పూర్ గ్రామ సమీపంలో బుధవారం 363వ జాతీయ రహదారిపై కారు టైరు పగిలి అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు పెద్దలకు స్వల్ప గాయాలయ్యాయి. అయితే, ఇద్దరు చిన్నారులు క్షేమంగా బయటపడ్డారు. ఆసిఫాబాద్ నుంచి మహారాష్ట్ర వైపు వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది. ప్రాణాపాయం తప్పడంతో కుటుంబ సభ్యులు ఊపిరి పీల్చుకున్నారు.

# జర్నలిస్టుల మహాధర్నాలో పాల్గొన్న జిల్లా నాయకులు

**ఆసిఫాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్ట్ సంఘం(టియూడబ్ల్యూజే-ఐజేయూ) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాద్ లోని పౌర సమాచార కమిషనర్ కార్యాలయం ఎదుట నిర్వహించిన జర్నలిస్టుల మహా ధర్నాలో కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని జర్నలిస్టుల పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ రాష్ట్ర కమిటీ నాయకుల దృష్టికి తీసుకువెళ్లారు. జిల్లాలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం రాష్ట్ర నాయకత్వం పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని ఐజేయు స్టీరింగ్



కమిటీ సభ్యులు దేవులపల్లి అమర్, రాష్ట్ర అధ్యక్షుడు విరహత్ అలీ, ప్రధాన కార్యదర్శి రామనారాయణ, ఐజేయు సీనియర్ నాయకులు నగునూరి శేఖర్ హామీ ఇచ్చినట్లు జిల్లా నాయకులు తెలిపారు.

## కాసిపేటలో అర్ధరాత్రి వరకు

# కొనసాగిన నామినేషన్ల పర్వం

**కాసిపేట, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
మంచిర్యాల జిల్లా కాసిపేట మండలంలో సర్పంచ్, వార్డు స్థానాలకు నామినేషన్లు ఆర్థరాత్రి వరకు సాగాయి. చివరి రోజు అభ్యర్థులు నామినేషన్ల కేంద్రాలకు పోటెత్తెడంతో అర్ధరాత్రి వరకు అభ్యర్థులు క్యూలైన్లలో ఉండి నామినేషన్లు వేశారు. కాసిపేట మండలంలోని 22 గ్రామ పంచాయతీల్లో మంగళవారం ఒక్క రోజే సర్పంచ్కు 78, వార్డులకు 318 నామినేషన్లు దాఖలు చేశారు. మొత్తంగా నామినేషన్లు ముగిసే వరకు 22 సర్పంచ్ స్థానాలకు



113 మంది, 190 వార్డులకు 393 మంది నామినేషన్లు వేశారు. కాసిపేటలో 6 సర్పంచ్, 23 వార్డలకు, మామిడిగూడలో 7 సర్పంచ్, 10 వార్డులకు, సోమగూడెం(కే)లో 4 సర్పంచ్, వార్డులకు 17, లంబాడితండా(కే)లో 6 సర్పంచ్, 20 వార్డులకు, ముత్యంపల్లిలో 3 సర్పంచ్, 24 వార్డులకు, చిన్న ధర్మారంలో 4 సర్పంచ్, 9 వార్డులకు, పెద్దనపల్లిలో 3, 20 వార్డులకు, కోమటిచేనులో 9 సర్పంచ్, 20 వార్డులకు, పల్లంగూడలో 4 సర్పంచ్, వార్డులకు 16, బుగ్గగూడ(కే)లో 2 సర్పంచ్, 12 వార్డులకు, కోనూర్లో 6 సర్పంచ్, 17 వార్డులకు, కొండాపూర్లో 9 సర్పంచ్, వార్డులకు 16, తాటిగూడలో 5 సర్పంచ్, 15 వార్డులకు, ధర్మారావుపేటలో సర్పంచ్ 1, 11 వార్డులకు, లంబాడితండా (డీ)లో 7 సర్పంచ్, 17 వార్డులకు, మల్కెపల్లిలో 4 సర్పంచ్, 20 వార్డులకు, రొట్టెపల్లిలో 2 సర్పంచ్, 11 వార్డులకు, సోనాపూర్లో 3 సర్పంచ్, 13 వార్డులకు, వెంకటాపూర్లో 2 సర్పంచ్, 9 వార్డులకు, గట్రామ్పల్లిలో 2 సర్పంచ్, 15 వార్డులకు, దేవాపూర్లో 15 సర్పంచ్, 59 వార్డులకు, మద్దిమాడ సర్పంచ్ 9, వార్డులకు 19 నామినేషన్లు వేశారు.




# దివ్యాంగులు తమ అన్ని హక్కులను పొందాలి

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
దివ్యాంగులు తమకు ఉన్న హక్కులన్నింటినీ పొందాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. బుధవారం సాయంత్రం పట్టణంలోని టీఎన్జీవో భవనంలో నిర్వహించిన అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలలో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో దివ్యాంగుల సంక్షేమం కొరకు పటిష్ట చర్యలు చేపట్టినట్లు తెలిపారు. దివ్యాంగులకు ఉద్యోగాలు, విద్యాసంస్థల్లో ప్రవేశాలలో రిజర్వేషన్లను ఉపయోగించుకోవాలన్నారు. అన్ని రంగాలలో ఉన్నతి సాధించాలన్నారు. జిల్లా కేంద్రంలో దివ్యాంగులకు ప్రత్యేకంగా కమ్యూనిటీ హాల్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాయితీ రుణాలు పొంది వ్యాపారాలలో రాణించాలని వివరించారు. జిల్లాలోని అన్ని కార్యాలయాలలో దివ్యాంగులకు సౌకర్యవంతంగా ఉండేలా అన్ని వసతులు కల్పించామని అన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలను ఏర్పాటు చేశామని వివరించారు. జిల్లాలో ఇప్పటికే 10 భవిత కేంద్రాలను అత్యంత ఆధునీకంగా నిర్వహిస్తున్నామని, ముమ్మందు మరిన్ని భవిత కేంద్రాలను ఆధునీకరించడంతోపాటు, ఫిజియోథెరపిస్ట్ లను అందుబాటులోకి తీసుకువస్తామని వివరించారు.  దివ్యాంగులకు ఎటువంటి సమస్యలు ఉన్న పరిష్కరించేలా చర్యలు చేపడతామని తెలిపారు. దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని, దివ్యాంగులకు ఇటీవలి నిర్వహించిన క్రీడ పోటీలలో ప్రతిభ కనబరిచిన దివ్యాంగులకు పతకాలు, ప్రశంసా పత్రాలు అందజేశారు. పలువురు దివ్యాంగులు కలెక్టర్, అధికారులను శాలువాలతో సన్మానించి, పూల మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, డిఎల్ఎస్ఎ సెక్రటరీ రాధిక, డిఆర్డిఓ విజయలక్ష్మి, డిఈఓ భోజన్న, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, దివ్యాంగులు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



# ఎయిర్ పోర్ట్‌కు కుమ్రం భీం పేరు పెట్టాలి

**నార్నూర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్మించే ఎయిర్ పోర్ట్‌కు కుమ్రం భీం పేరు పెట్టాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుం దెబ్బ జిల్లా అధ్యక్షుడు పేందోర్ దాదిరావ్ డిమాండ్ చేశారు. బుధవారం ఆదిలాబాద్ జిల్లా నార్నూర్ మండల కేంద్రంలోని కుమ్రం భీం విగ్రహం వద్ద విలేకరులతో మాట్లాడుతూ.. ఎయిర్ పోర్టుకు కుమ్రం భీం నామకరణం చేయాలన్నారు. ఆదివాసుల సమస్యల పరిష్కారంలో సీఎం రేవంత్ రెడ్డి విఫలవమయ్యారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి అదిలాబాద్ పర్యటనలో భాగంగా ఆదివాసి సమస్యలపై స్పందించాలని, చట్టబద్ధతలేని లంబాడీలను ఎస్టీ జాబితా నుంచి తొలగించాలని, జీవో నంబర్ 3ని పునరుద్ధించాలని, ఆదివాసి గూడెలల్లో విద్య వైద్యం రోడ్డు తాగునీరు వంటి సమస్యలపై స్పందించవలసిన అవసరం ఎంతైన ఉందని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సలాం వరుణ్, జిల్లా సలహా దారుడు పెండోర్ దీపక్, మండల అధ్యక్షుడు కనక హన్మంత్ రావ్, ఉపాధ్యక్షుడు మోతిరామ్



# అభివృద్ధి పనులను వేగవంతం చేయాలి

**ఆసిఫాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** జిల్లాలో కొసాగుతున్న అభివృద్ధి పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా అధికారులు సమన్వయంతో పని చేయాలని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో బుధవారం పంచాయతీ రాజ్, రహదారుల, భవనాల శాఖ, ఈడబ్ల్యూఐడీసీ, గిరిజన సంక్షేమ శాఖ, ఇంజనీరింగ్ అధికారులు, ఇతర అన్ని విభాగాల అధికారులతో జిల్లాలో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో చేపట్టిన రహదారులు, వంతెనలు, కల్వర్టులు, పాఠశాల భవనాలు, అదనపు గదులు, అంగన్‌వాడీ భవనాలు, గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు, ప్రధానమంత్రి



జన్‌మన్, జుగా పథకాల కింద చేపట్టి పనులను వేగవంతం చేయాలని తెలిపారు. వివిధ గ్రాంట్ల కింద మంజూరైన అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని చెప్పారు. ప్రధాన మంత్రి శ్రీ, సమగ్ర శిక్ష అభియాన్ కింద మంజూరైన పాఠశాల భవనాలు, అదనపు గదుల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పన పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. విద్యార్థులకు ఉపయోగపడేలా వినియోగంలోకి తీసుకు రావాలని తెలిపారు. ప్రధాన మంత్రి జన్ మన్, జుగా పథకాల కింద ఆదివాసీ గిరిజనుల గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనలో భాగంగా రహదారుల నిర్మాణం, సామాజిక భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఉప కేంద్రాల నిర్మాణాల్లో పూర్తి నాణ్యత పాటించాలని చెప్పారు. పనుల నిర్వహణలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు నిర్లక్ష్యం వహించకూడదని సూచించారు. మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామి పథకం కింద చేపట్టిన అభివృద్ధి పనులను వేగవంతం చేయాలని, 15వ ఆర్థిక ప్రణాళిక కింద మంజూరైన నిధులను ఎంపిక చేసిన పనులకు మాత్రమే వినియోగించా లన్నారు. ఉపాధి హామీ పథకంలో లేబర్ కాంపోనెంట్‌ను ఉప యోగించుకోవాలని అన్నారు. ఆకాంక్షిత తిర్యాణి బ్లాక్‌లో చేపట్టిన అభివృద్ధి పనుల లక్ష్యాలను త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి దత్తారావు, జిల్లా పరిషత్ సీఈవో లక్ష్మీనారాయణ, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి, అధికారులు పాల్గొన్నారు.



# దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులను గుర్తించండి

**కాసిపేట, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** వైద్య సిబ్బంది మండలంలో పర్యటించి దీర్ఘకాలిక వ్యాధి గ్రస్తులను గుర్తించాలని చికిత్సలు అందించాలని జిల్లా వైద్యాధికారి అనిత సూచించారు. బుధవారం కాసిపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని రికార్డులను పరిశీలించారు. వైద్యులు, సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆమె మాట్లాడుతూ 30 ఏళ్లు పైబడిన వారందరికీ వైద్య పరీక్షలు నిర్వహించాలన్నారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో పరిసరాల పరిశుభ్రత, వ్యక్తిగత శుభ్రతపై అవగాహన పెంచాలన్నారు. వాతావరణంలో వచ్చిన మార్పులతో దగ్గు, జలుబు, జ్వరం బారిన పడే అవకాశాలుం టాయన్నారు. వైద్య సిబ్బంది గ్రామాల్లో పర్యటించి వైద్య శిబిరాలను నిర్వహించాలని ఆదేశించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటించాలని, సాధారణ ప్రసవాలకు ప్రాముఖ్యత ఇవ్వాలన్నారు. గత నెలలో మండలంలో ని సాముగూడకు చెందిన అనురాధ ప్రసవించిన వెంటనే తల్లి, కొడుకు ఇద్దరు మృతిచెందగా బుధవారం కుటుంబాన్ని పరామర్శించి విచారం వ్యక్తం చేశారు. ఆమె వెంట కాసిపేట మెడికల్ ఆఫీసర్ దివ్య, సూపర్ వైజర్ ఆర్ఎస్ పద్మ, డీపీహెచ్ఎన్ వసుమతి, వైద్య సిబ్బంది, ఆశా కార్య కర్తలు పాల్గొన్నారు. శిశు మరణాలను తగ్గించేందుకు వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు సమసన్వయంతో పనిచేయాని మంచిర్యాల డీఎంహెచ్ఓ అనిత సూచించారు.మండలంలో వడాల, కన్నెపల్లి మండలంలో మెట్టుపల్లి గ్రామంలో శిశువులు మృతి చెందడంతో ఆమె సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. భవిస్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూడాలని ఆదేశించారు.

# మూడో విడత నామినేషన్ల ప్రారంభం

## సర్పంచ్‌కు 42, వార్డులకు 51 దాఖలు

**కుభీర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్‌లో భాగంగా కుభీర్ మండలంలో మూడో విడత నామినేషన్ల మొదటి రోజుగా ఈ రోజు నామినేషన్ ప్రక్రియ ప్రారంభమైంది. అభ్యర్థులు, అనుచరులు, రాజకీయ నాయకులు భారీగా హాజరై రాజకీయ ఉత్సాహాన్ని మరింత పెంచారు. ఈ క్రమంలో ఇప్పటివరకు సర్పంచ్ పదవికి 42 నామినేషన్లు, వార్డు సభ్యుల పదవులకు 51 నామినేషన్లు స్వీకరించినట్లు అధికారులు తెలిపారు. నామినేషన్ కేంద్రం వద్ద ఉదయం నుంచే అభ్యర్థుల రద్దీ కనిపించగా, మద్దతుదారులు ర్యాలీలు, నినాదాలతో సందడి చేశారు. ఇక వచ్చే రోజుల్లో




నామినేషన్ సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని ఎన్నికల నిర్వాహకులు భావిస్తున్నారు. నామినేషన్ పరిశీలన, ఉపసంహరణ అనంతరం తుది పోటీ స్పష్టమవుతుందని అధికారులు పేర్కొన్నారు. గ్రామాల్లో ఎన్నికల వేడి మొదలై, అభ్యర్థుల ప్రచారం కూడా వేగవంతమవుతోంది.

# పంచాయతీ ఎన్నికల్లో మూడో విడత నామినేషన్లు



**ఆసిఫాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** జిల్లాలో మూడో విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ బుధవారం ప్రారంభమైంది. మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 54, వార్డు స్థానాలకు 106 నామినేషన్లు దాఖలయ్యాయి. కాగజ్‌నగర్, ఆసిఫాబాద్, రెబ్బెన, తిర్యాణి మండలాల్లోని 108 సర్పంచ్ స్థానాలకు, 938 వార్డు స్థానాలకు ఎన్నికలు జరుగనుండగా మొదటి రోజు ఆసిఫాబాద్ మండలంలో సర్పం చ్‌కు 9, వార్డులకు 32, కాగజ్‌నగర్‌లో సర్పంచ్‌కు 19, వార్డులకు 48, రెబ్బెనలో సర్పంచ్‌కు 19, వార్డులకు 18, తిర్యాణిలో సర్పంచ్‌కు 7, వార్డులకు 8 నామినేషన్లు దాఖలు కాగా మొత్తం సర్పంచ్ స్థానాలకు 54, వార్డు స్థానాలకు 106 నామినేషన్లు దాఖలయ్యాయి. అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. ఆసిఫాబాద్ మండలంలోని 27 గ్రామపం చాయతీలకు, 236 వార్డు స్థానాలకు బుధవారం నామినేషన్ల స్వీకరణ ప్రక్రియను అధికారులు నిర్వహించారు. మొదటి రోజు సర్పంచ్ స్థానాలకు 9 నామినేషన్లు, వార్డు స్థానాలకు 32 నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలోని మోతుగూడ, బూర్గుడ, రాజంపేట, ఆడ, తుంపల్లి, మోవాడ్, బాబాపూర్ క్లస్టర్లలో ఏర్పాటు చేసిన నామినేషన్ స్వీకరణ కేంద్రాలను జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకురాలు స్వప్న, జడ్పీ సీఈవో లక్ష్మీనారాయణ, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీవో మౌనికలు పరిశీలించారు. స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ ప్రక్రియ బుధవారం కాగజ్‌నగర్ మండలంలో ప్రారంభమైంది. తొలి రోజు 28 గ్రామ పంచాయతీల కోసం ఎనిమిది కేంద్రాలను ఏర్పాటు చేశారు. ఉదయం 10 గంటల నుంచి నామినేషన్ స్వీకరించేందుకు పూర్తి ఏర్పాట్లు చేశారు. కాగా కాగజ్‌నగర్ మండలం రేగులగూడ గత ఎన్నికల్లో ఎస్టీ రిజర్వేషన్ ఉండగా ఈ సారి మాత్రం రిజర్వేషన్ల ప్రక్రియ బీసీ(మహిళ)కు కేటాయించారు. ఈ గ్రామంలో ఒకే కుటుంబం బీసీగా ఉండడంతో గ్రామస్థులంతా ఆమెతో వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.



# ఎమ్మెల్యే సమక్షంలో బీజేపీలో చేరిక

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** నిర్మల్ రూరల్ మండలం ముక్టాపూర్ గ్రామ తాజా మాజీ వార్డు మెంబర్ ఆరే సురేష్ తో పాటు 50 మందికి పైగా గంగపుత్ర సంఘ సభ్యులు బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి సమక్షంలో భారతీయ జనతా పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి వారికి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అదుముల్ల గంగన్న, గ్రామ సర్పంచ్ అభ్యర్థి అదుముల్ల శ్రీధర్, పట్టణ తాజా మాజీ కౌన్సిలర్ శంకర్ పతి, సీనియర్ నాయకులు సయ్యద్, వార్డు మెంబర్లు గజ్జల కృష్ణ, బొమ్మన రాజు, వంజరి శేఖర్, రామిల్లి చిరంజీవి, మరియు గ్రామ పెద్దలు రాజేందర్ రెడ్డి, హర్షద్, లక్ష్మారెడ్డి, పుట్టి పోసులు, తోకల భూమేష్ తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బీమా చెక్కు అందజేత

**బెజ్జూర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** బెజ్జూరు మండలంలో రంగయ్య అనారోగ్యంతో మృతిచెందడంతో అతని భార్యకు మంజూరైన భీమా చెక్కును అందజేశారు. మోగవెల్లి బ్రాంచ్ పోస్ట్ ఆఫీస్ బిపిఎం రాచకొండ చంద్రశేఖర్ వద్ద ఇండియా పోస్ట్ పేమెంట్స్ బ్యాంక్ ద్వారా పాలసీ చేసుకోవడం తీసుకున్నారు. ఇందుకుగాను నామిని అయినా తారాబాయికి రెండు లక్షల రూపాయల చెక్కును ఆదిలాబాద్ సూపరిండెంట్ స్వామి అందజేశారు. పాలసీ ఇతర పోస్టల్ పథకాలని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కాగజ్ నగర్ పోస్టల్ ఇన్స్పెక్టర్ సతీష్, ఐపిపిబి సీనియర్ మేనేజర్ శ్రీనివాస్, పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రక్రియను సజావుగా చేపట్టాలని ఎన్నికల పరిశీలకురాలు ఆయేషా మస్రత్ ఖానం అధికారులకు సూచించారు. బుధవారం నిర్మల్‌లో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస్ ఎన్నికల అధికారులు రాంగోపాల్ అజీజ్ తదితరులు ఆమెను కలిసి పూల మొక్కను అందించారు. జిల్లాలో జరుగుతున్న నామినేషన్ల స్వీకరణ పరిశీలన కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు.



# అమరుల త్యాగాలతోనే తెలంగాణ సాకారం

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** ఆనాడు శ్రీకాంతా చారి ప్రాణ త్యాగంతోనే తెలంగాణ అగ్ని గుండంగా మారిందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జోగు రామన్న అన్నారు. రాష్ట్ర సాధనకు అమరుడైన శ్రీకాంత్ ఆచారి వర్ధంతి సందర్భంగా బుధవారం ఆదిలాబాద్ లోని ఆయన విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా శ్రీకాంతాచారి చేసిన త్యాగాన్ని స్మరించుకున్నారు. ఈ మేరకు జోగు రామన్న మాట్లాడు తూ... అమరుల త్యాగాలతోనే ప్రత్యేక తెలంగా ణ రాష్ట్ర స్వప్నం సాకారమైందన్నారు. మలిదశ ఉద్యమంలో శ్రీకాంత చారి త్యాగం చిరస్మరనీయంగా నిలిచిపోతుందని అన్నారు. అమరుల త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందని పేర్కొన్నారు. వారి ఆశయాలను సాధించే దిశగా ప్రతి ఒక్కరు ముందుకు సాగాల్సిన అవసరముందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రా హ్మణ, విశ్వకర్మ సంఘం జిల్లా అధ్యక్షుడు సామన్ పెల్లి నరసింహులు, ప్రధాన కార్యదర్శి స్వామి, కోశాధికారి దశరథ్, అశోక్, రవి, నరసింహులు,పట్టణ అధ్యక్షులు అలాల్ అజయ్, దాసరి రమేష్,రాజు పాల్గొన్నారు.



# సీఎం పర్యటనను విజయవంతం చేయండి

## రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి



**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** గత పదేళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల సంక్షేమాన్ని పట్టించుకోలేదని తమ ప్రభుత్వం రైతు భరోసా, రుణమాఫీ, సన్నబియ్యం, నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు,ఉచిత కరెంట్, 500లకు గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సుప్రయాణం ఇలా ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అన్నారు. బుధవారం ఆదిలాబాద్ పట్టణంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో జరుగుతున్న ఏర్పాట్లను ఆయన కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.. సీఎం ఆదిలాబాద్ పర్యటనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రెండేళ్ళ ప్రజా పాలనలో ప్రభుత్వం చేసిన మంచి పనులకు గుర్తుగా ప్రజా పాలన విజయోత్సవాలు జరుపుకుంటున్నామన్నారు. ఆదిలాబాద్ మున్సిపల్ అభివృద్ధికి రూ.18 కోట్లు ఇచ్చినట్టు తెలిపారు. ఇంకా రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేసామన్నారు. కొత్త రేషన్ కార్డులు ఇచ్చామని తెలిపారు. గత ప్రభుత్వం దొడ్డు బియ్య మిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం సన్నబియ్యం పంపిణీ చేస్తుందన్నారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్లతో ప్రభుత్వం సొంతింటి కల నిజం చేసిందన్నారు. ఆదిలాబాద్ అభివృద్ధికి మరిన్ని అవసరాలు రెండోదశలో తీర్చేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తుందన్నారు. విద్యుత్ సబ్ స్టేషన్లు కూడా తొందరల్లోనే పూర్తవుతున్నాయన్నారు. ఎన్నికల నియమావళి కారణంగా ఇంకా కొన్ని అభివృద్ధి పనులను వాయిదా వేసుకున్నామన్నారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు ఇస్తూ వారి ఆర్థిక పురోగతికి ప్రభుత్వం సహకరిస్తుందన్నారు. డిసెంబర్ 8,9 తేదీలలో హైదరాబాల్ లో సదస్సు జరుతుందన్నారు. యువతకు అనేక రంగాల్లో శిక్షణ అందిస్తామన్నారు. ఇలా కాంగ్రెస్ ప్రభుత్వం మంచి ప్రజా పాలన కొనసాగిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందన్ , డీసీసీ అధ్యక్షులు నరేష్ జాదవ్, ఆదిలాబాద్, బోథ్, ఆసిఫాబాద్ అసెంబ్లీ ఇంచార్జిలు కంది శ్రీనివాస రెడ్డి, ఆడె గజేందర్, శ్యాంనాయక్, డీసీసీబీ చైర్మన్ అడ్డి భోజారెడ్డి, మాజీ ఎంపీ సోయం బాపూరావు, మాజీ డీసీసీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, గంద్రత్ సుజాత, అల్లూరి సంజీవ్ రెడ్డి, బోరంచు శ్రీకాంత్ రెడ్డి, లోక ప్రవీణ్ రెడ్డి, నర్సింగ్ పాల్గొన్నారు.



## ప్రత్యేక డ్రైవ్ ద్వారా పట్టణంలో రోడ్ల మరమ్మత్తు

### నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** ప్రత్యేక డ్రైవ్ ద్వారా నిర్మల్ పట్టణంలో రోడ్లకు మరమ్మత్తులు చేపడతామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. వర్షాకాలం భారీ వర్షాలు వరదల వల్ల రోడ్లు దెబ్బతిన్నాయని, దెబ్బతిన్న రోడ్లు అన్నింటికీ మరమ్మత్తులు పూర్తి చేస్తామని అన్నారు. ఇప్పటికే రోడ్ల మరమ్మతులకు సంబంధించి దెబ్బతిన్న రోడ్లను అధికారులు గుర్తించారని తెలిపారు. పట్టణ ప్రజలు ఎవరైనా తమ ప్రాంతంలో రోడ్లపై గుంతలు ఉన్నట్లయితే, తాము ఏర్పాటు చేసిన క్యూఆర్ కోడ్ ద్వారా రోడ్లపై ఉన్న గుంతల ఫోటోలు వివరాలు నమోదు చేస్తే, అధికారులు ఆ రోడ్లకు మరమ్మత్తులు చేపడతామని కలెక్టర్ చెప్పారు. కాబట్టి ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో రోడ్లపై ఉన్న గుంతల వివరాలను తెలియజేయాలని కోరారు.

## రైతు రత్నా అవార్డు అందుకున్న ఆదర్శ రైతు



**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** రంగారెడ్డి జిల్లాలో నిర్వహించిన 'మహా కిసాన్ మేళా'లో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు చేతుల మీదుగా రైతు రత్న అవార్డును జిల్లాకు చెందిన రైతు అందుకున్నారు. నిర్మల్ మండలం తలువేద గ్రామా నికి చెందిన కోమటి బుచ్చన్న పకృతి వ్యవసా యం సేంద్రీయ వ్యవసాయ విధానం ద్వారా దేశీయ వంగడాలను పండించడంతో ఈ అవార్డు దక్కినట్టు తెలిపారు. రైతుతో పాటు మండల వ్యవసాయ శాఖ అధికారి వసంతరావు ఏఈఓ అంబాజీ ఉన్నారు.

## రాష్ట్రస్థాయిలో గురుకుల విద్యార్థుల ప్రతిభ

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** నిర్మల్ జిల్లా కేంద్రంలోని సోఫీ నగర్ జనరల్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎస్సీఈఆర్టీ విభాగంలో హైదరాబాదులో జరిగిన రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచినట్టు ప్రిన్సిపల్ డానియల్ తెలిపారు. రోల్ ప్లే విభాగంలో పాఠశాలకు చెందిన శ్రీనిధి అభిజ్ఞా నేత శ్రీహిత చందన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయిలోని ప్రతిభ చాటించి ప్రథమ బహు మతి గెలుచుకున్నట్టు తెలిపారు వీరు జాతీయ స్థాయిలో పాల్గొన్నటూ వివరించారు. ప్రతిభ సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ డానియల్‌తో పాటు ఉపాధ్యాయులు కల్పన, మేరీ తదితరులు అభినందించారు.




## సీఎం వ్యాఖ్యలను నిరసిస్తూ బిజెపి రాస్తారోకో



**తాండూర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హిందూ ప్రజల మనోభావాలను దెబ్బతీసే విధంగా మాట్లాడడాన్ని నిరసిస్తూ బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మంచిర్యాల జిల్లా తాండూర్ మండల కేంద్రం ఐబిలో జాతీయ రహదారిపై రాస్తారోకో చేపట్టారు. ముఖ్యమంత్రి బేషరతుగా హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మెజారిటీ ప్రజలైన హిందూ ప్రజల ఆరాధ్య దేవతలైనటువంటి దేవీ దేవతలను అవమానించడం ఒక మతపు ప్రజల మన్నలను పొందడం కోసమేనని అన్నారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి హిందూ సమాజానికి క్షమాపణ చెప్పాలని అన్నారు. అనంతరం మండలంలోని జిన్నింగ్ మిల్లులను సందర్శించి పత్తి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కౌలు రైతుల సమస్యలను వ్యవసాయ అధికారులు పరిగణలోకి తీసుకొని వారి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు దూడపాక భరత్ కుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొయ్యాల ఏమాజీ, జిల్లా అధికార ప్రతినిధి చిలుముల శ్రీకృష్ణదేవరాయలు,రాష్ట్ర సీనియర్ నాయకులు చిలువేరు శేషగిరి పాల్గొన్నారు.

## మొదటి విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి



**జైనూర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** మొదటి విడత ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల ఆవరణంలో బుధవారం సర్పంచ్, వార్డు స్థానాలకు ఈ నెల 11న నిర్వహించనున్న పోలింగ్ నిర్వాహణకు ఏర్పాటు చేసిన ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్‌రావ్‌తో పాటు కలిసి కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు జిల్లాలోని జైనూర్ మండలంలో 26 సర్పంచ్ స్థానాలు, 222 వార్డు సభ్యుల స్థానాలకు తొలి విడతలో భాగంగా ఈ నెల 11న పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్ అధికారులు ఇతర ఎన్నికల సిబ్బంది ఈ నెల 10న ఉదయం 9 గంటలకు పంపిణీ కేంద్రంలో రిపోర్టు చేస్తారని అన్నారు. ఆ దిశగా ఏర్పాట్లు చేయాలని కోరారు. షామియానా, కుర్చీలు, టేబుల్లు సరిపడా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. పంపిణీ కేంద్రంలో ఎన్నికల సామగ్రి పంపిణీ కౌంటర్లు ఏర్పాటు చేయాలన్నారు. ఎన్నికల నిర్వాహణ సిబ్బందికి తాగునీరు, అల్పాహారం, భోజన వసతి కల్పించాలని సూచిం చారు. సిబ్బందికి అసౌకర్యం కలగకుండా సదుపాయాలు కల్పించాలని ఆదేశించారు. కార్యక్రమంలో డివిజనల్ పంచాయతీ అధికారి ఉమర్ హుస్సేన్, తహసీల్దార్ ఆడ బీర్షావ్, ఎంపీడీవో సుధాకర్‌రెడ్డి, సీఐ రమేశ్, ఎస్సై రవికుమార్ పాల్గొన్నారు.

## భీంపూర్‌లో పెద్దపులి కలకలం.. భయాందోళనలో రైతులు

**భీంపూర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**

ఆదిలాబాద్ జిల్లా భీంపూర్ మండలం పిప్పల్ కోటి శివారులో పెద్దపులి సంచారం కలకలం రేపింది. రైతులు కూలీలు పంట చేనులో పనుల్లో నిమగ్నమైన సమయంలో పెద్దపులి ఓ పశువును హతమార్చింది. దీంతో వారంతా భయంతో ఇంటి దారి పట్టారు. పెద్దపులి మహారాష్ట్ర సరిహద్దు తిప్పేశ్వర్ అభయారణ్యం నుంచి పెన్ గంగా నది దాటి ఇక్కడికి వచ్చినట్లు భావిస్తున్నారు. పశువును హతమార్చిన ప్రదేశంలో పులి పాదముద్రలు గుర్తించిన స్థానికులు.. అటవీ అధికారులకు సమాచారం ఇచ్చారు. తాజా ఘటనతో పిప్పల్ కోటి, తాంసికే, గొల్లఘాట్, నిపాని, గుంజాల గ్రామస్థులు ఆందోళన చెందుతున్నారు.



## పోలీసుల విస్తృత తనిఖీలు

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో బువారం అర్ధరాత్రి జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు ఆదిలాబాద్ వన్ టౌన్ సిఐ సునీల్ కుమాం ఆధ్వర్యంలో పోలీసులు ముమ్మర తనిఖీలు చేపట్టారు. పట్టణంలోని రైల్వే స్టేషన్, బస్టాండ్, ఠాకూర్ హెూటల్ వద్ద తనిఖీలు నిర్వహించారు. అలాగే పట్టణంలోని లాడ్జీల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి, ఇతర ప్రాంతాల నుండి వచ్చి లాడ్జీల్లో బస చేస్తున్న వారి వివరాలు పరిశీలించారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహాపరినిర్యాణ్ దివస్ సందర్భంగా ప్రత్యేక రైళ్లు

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** డిసెంబర్ 6వ తేదీన బాబాసాహెబ్ అంబేడ్కర్ వర్ధంతి (మహా పరినిర్యాణ్) రద్దీని దృష్టిలో ఉంచుకుని దక్షిణ మధ్య రైల్వే ముంబయికి ప్రత్యేక రైళ్లను నడపనున్నట్లు నాందేడ్ డివిజన్ పీఆర్డీ రాజేశ్ షిండే ఓ ప్రకటనలో తెలిపారు. ఆదిలాబాద్ నుంచి నాందేడ్, పర్భణీ, జాల్నా, ఛత్రపతి శంభాజీనగర్ మీదుగా ముంబాయికి ప్రత్యేక రైళ్లు నడుపుతామని వెల్లడించారు. ఈనెల 5న ఆదిలాబాద్ నుంచి దాదర్‌కు వెళ్లే రైలు (07129) ఉదయం ఏడు గంటలకు బయలుదేరుతుందన్నారు. దాదర్ నుంచి ఆదిలాబాద్‌కు 7న రైలు (07130) మధ్యాహ్నం 1.05కు అక్కడి నుంచి బయలుదేరుతుందని చెప్పారు. ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో నిరసన

**మందమర్రి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)** హిందూ దేవుళ్లపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేశారని భాజపా పట్టణ అధ్యక్షుడు సప్పిడి నరేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఆధ్వర్యంలో మంచిర్యాల జిల్లా మందమర్రిలో ఆందోళన చేపట్టారు. కోల్ బెల్టు రహదారిపై బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హిందువులకు క్షమాపణ చెప్పాలన్నారు.

# రోడ్డు మరమ్మత్తు పనులు పకడ్బందీగా చేపట్టాలి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్



**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ పట్టణంలో చేపట్టిన రోడ్ల మరమ్మత్తుల పనులు పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం పట్టణంలోని బస్టాండ్, అంబేద్కర్ చౌక్ సమీపంలో కొనసాగుతున్న రోడ్డు మరమ్మత్తుల పనులను కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, పట్టణంలో గత వర్షాలకు దెబ్బతిన్న రోడ్లకు మరమ్మత్తులను సకాలంలో గా పూర్తి చేయాలని అన్నారు. గుంతల రోడ్ల వల్ల ప్రజలకు ఇబ్బందులు కలగకుండా రోడ్లను సౌకర్యవంతంగా తీర్చిదిద్దాలని వివరించారు. మరమ్మత్తుల పనులన్నింటినీ నాణ్యవంతంగా చేయాలని పేర్కొన్నారు. మున్సిపల్ అధికారులు పనులను పర్యవేక్షించాలని సూచించారు. వర్షాకాలం రోడ్లపై నీరు నిల్వ ఉండకుండా పనులు చేపట్టాలని తెలిపారు. మినీ ట్యాంక్ బండ్ నుంచి ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రికి వెళ్లే మార్గంలో ఫుట్ పాత్ కు మరమ్మత్తులు చేయాలని తెలిపారు. పట్టణంలో నిరంతరం మెరుగైన పారిశుధ్యం నిర్వహించాలని అన్నారు. రోడ్డుకు ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. ఆటో స్టాండ్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని ఆటో డ్రైవర్లకు కలెక్టర్ హామీ ఇచ్చారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఇటీవలి నిర్మాణం పూర్తయిన మినీ ట్యాంక్ బండ్ పార్కును పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, టౌన్ ప్లానింగ్ అధికారి హరిభువన్, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.





## వైభవంగా పల్లకి సేవ

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
నిర్మల్ జిల్లా కేంద్రంలోని గండి రామన్న దత్త సాయి ఆలయంలో దత్త జయంతి వేడుకలను పురస్కరించుకొని బుధవారం పల్లకి సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయిబాబా భక్తులు పల్లకి సేవ మోస్తూ సాయినామ స్మరణ చేశారు. అలాగే కుంటాల మండలంలోని కల్లూరు సాయిబాబా ఆలయం ప్రారంభూర్ సాయి బాబా ఆలయంలో దత్త జయంతి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ బురాజ్ భక్తులు లక్కడి జగన్మోహన్ రెడ్డి ఈవో భూమయ్య ధర్మకర్తలు ఉన్నారు.

## నామినేషన్ల ప్రక్రియ ప్రారంభం

**ముథోల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
తానూరు మండలంలోని వివిధ గ్రామాల్లో నామినేషన్ల ప్రక్రియ బుధవారం ప్రారంభమైంది. ఈ నెల 17న గ్రామ పంచాయతీ ఎన్నికలకు పోటీ చేసే సర్పంచులు వార్డ్ మెంబర్లు నామినేషన్లను దాఖలు చేశారు. తాండూరు జోల బేల్దరోడా మహాలింగి బోరిగం గ్రామాల్లో పార్టీల మద్దతు ధరలతో పాటు స్వతంత్ర అభ్యర్థులు తమ నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. నామినేషన్ కేంద్రాలను అధికారులు పరిశీలించి సూచనలు అందించారు.

## అర్ధరాత్రి బస్సు- ఐచర్ వాహనం ఢీ

**నేరడిగొండ, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
అదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలంలోని దూదిగామ గ్రామ సమీపంలో మంగళవారం అర్ధరాత్రి బస్సు ప్రమాదం జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదిలాబాద్ నుండి హైదరాబాద్ వెళుతున్న బస్సు... హైదరాబాదు నుండి నాగపూర్ వెళ్తున్న ఐచర్ వ్యాను ఢీకొన్నాయి. బస్సు ముందు భాగం స్వల్పంగా దెబ్బతిని ముందు అద్దం పగిలిపోయింది. ఈ ప్రమాదం జరగడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులు ఒక్కసారిగా భయభ్రాంతులకు గురయ్యారని అన్నారు. ఈ ప్రమాదంలో ఎవరికీ ఎటువంటి గాయాలు కాలేదని స్థానికులు తెలిపారు.

## చోరీ కేసును ఛేదించిన పోలీసులు

**కాగజ్‌నగర్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ఇటీవల కాగజ్‌నగర్ పట్టణంలోని 14 వార్డు ద్వారకానగర్‌లో దొంగతనానికి పాల్పడిన ముగ్గురు వ్యక్తులను అరెస్టు చేసినట్లు డీఎస్పీ వహీదుద్దీన్ తెలిపారు. మంగళవారం రాత్రి కాగజ్‌నగర్ టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. గత నెల 28న ద్వారకానగర్‌లో నివాసం ఉంటున్న చిలుక వీరమ్మ ఇంటికి సార్ పుస్తకాలు పంపించారు. తీసుకొండి అంటూ వచ్చి.. వృద్ధురాలిపై దాడి మెడలోని గొలుసు, ఉంగరాలు చోరీ చేసి పారిపోయారు. సీసీ ఫుటేజీ, సాంకేతిక ఆధారాలతో ప్రత్యేక పోలీస్ బృందం నిందితులను గుర్తించారు. బాలకృష్ణ, నీలేష్, తిరుపతి అరెస్ట్



కాగా రాజ్‌కుమార్ పరారీలో ఉన్నాడు. వారి నుంచి 11 గ్రాముల గొలుసు. 6 గ్రాముల ఐదు ఉంగరా లు. నేరానికి ఉపయోగించిన పల్సర్ బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురు అరెస్టు రిమాండ్‌కు తరలించినట్లు పేర్కొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే ధ్యేయంగా పని చేయాలి

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే ధ్యేయంగా ముందుకెళ్తున్నామని నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జీ కూచాడి శ్రీహరిరావు అన్నారు. సోన్ మండలం పాక్పట్ల గ్రామానికి చెందిన బీజేపీ నాయకులు రమేష్ రెడ్డి బీజేపీకి రాజీనామా చేసి హస్తం పార్టీలో చేరగా శ్రీహరి రావు కండువాలు కప్పి ఆహ్వానించారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభి వృద్ధి, సంక్షేమ పథకాలను చూసి పార్టీలో చేరినట్లు వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులు విజయం సాధిస్తారని ధీమా వ్యక్తం చేశారు.




## మైక్రో అబ్జర్వర్లు విధులను పకడ్బందీగా నిర్వహించాలి

### గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
సూక్ష్మ పరిశీలకులు (మైక్రో అబ్జర్వర్లు) తమ ఎన్నికల విధులను పకడ్బందీగా నిర్వహించాలని గ్రామపంచాయతీ ఎన్నికల జిల్లా సాధారణ పరిశీలకులు ఆయేషా మస్రత్ ఖానం అన్నారు. బుధవారం మధ్యాహ్నం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో గ్రామపంచాయతీ ఎన్నిక విధుల్లో పాల్గొనబోయే సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనరల్ అబ్జర్వర్ అయేషా మస్రత్ ఖానం, జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా పరిశీలకులు మాట్లాడుతూ, మైక్రో అబ్జర్వర్లుగా విధులు నిర్వహించబోయే అధికారులకు ముందుగానే సమాచారం అందించామని అన్నారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగులంతా పోస్టల్ బ్యాలెట్ ఓటు విధానాన్ని వినియోగించుకొని తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని అన్నారు. శిక్షకులు అందించిన సమాచారాన్ని తూచా తప్పకుండా పాటిస్తూ, ఎన్నికల విధులను సమర్ధవంతంగా నిర్వహించాలని వివరించారు.

**పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకం జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

పంచాయతీ ఎన్నికల నిర్వహణలో మైక్రో అబ్జర్వర్ల పాత్ర కీలకమని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. సూక్ష్మ పరిశీలకులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ మాట్లాడారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో భాగంగా, ఎన్నికకు ముందు, ఎన్నిక సమయంలో, ఎన్నిక తర్వాత, ఓట్ల లెక్కింపు సమయంలో అనుసరించాల్సిన విధివిధానాలపై అవగాహన కల్పించారు. సమయానుసారం ఓటింగ్ నమోదు వివరాలను పైఅధికారులకు ఎప్పటికప్పుడు అందజేయాలని అన్నారు. మైక్రో అబ్జర్వర్లకు అందించిన కరదీపికలను అనుసరించాలని చెప్పారు. ఎటువంటి సందేహాలు ఉన్న పై అధికారులను సంప్రదించాలని సూచించారు. రెండో దశలో భాగంగా మరోసారి సూక్ష్మ పరిశీలకులకు శిక్షణ అందిస్తామని అన్నారు.

# పంచాయతీ ఎన్నికల్లో ప్రతిపక్షాలకు పరాభవమే

## మంత్రి వివేక్‌వెంకటస్వామి

**మందమర్రి, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
రాష్ట్రంలో జరిగే పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులు 95 శాతం స్థానాల్లో విజయం సాధిస్తారని, ఎన్నికల్లో ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీకి పరాభవం తప్పదని రాష్ట్ర కార్మిక, ఉపాధి కల్పన, గనుల శాఖ మంత్రి వివేక్‌వెంకటస్వామి అన్నారు. గ్రామాల అభివృద్ధికి పెద్దపీట వేయడంతో పాటు వాటిని పట్టణాలకు ధీటుగా అభివృద్ధి చేసేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించిందన్నారు. బుధవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. గత సార్వత్రిక ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను క్రమక్రమంగా అమలు చేస్తున్నామన్నారు.



సన్నబియ్యం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల విద్యుత్ ఫ్రీ, నూతన రేషన్ కార్డులు అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనని తెలిపారు. ఈ ఎన్నికల్లో వీటినే ప్రచారాస్త్రాలుగా నాయకులు ఉపయోగించాలని సూచించారు. పంచాయతీల్లో పోటీ చేసే అభ్యర్థులతో సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు.

**కొత్త ప్రాజెక్టులు రావాలి...**
సింగరేణిలో కొత్త ప్రాజెక్టులు ఏర్పాటు చేయాలని దీనికి సంబంధించి తమ ప్రభుత్వం దృష్టి సారించిందని మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి తెలిపారు. మందమర్రి ఏరియాలోని ఆర్‌కే ఓసీ విస్తరణతో ఏరియాకు భవిష్యత్ ఉంటుందని తెలిపారు. ఓసీ విస్తరించే ప్రాంతాల్లో ప్రజల డిమాండ్లను కూడా యాజమాన్యం పరిష్కరించాలన్నారు. త్వరలోనే జైపూర్ పవర్‌ప్లాంట్‌లో ప్లాంట్ విస్తరణ పనులు చేపడతామని తెలిపారు. సింగరేణిలో నాలుగు బొగ్గు బ్లాకులకు సంబంధించి ఒరిస్సా తరహాలోనే వేలం పాటంలో దక్కించుకోవాలని కోరుతున్నామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రఘునాథ్‌రెడ్డి, స్థానిక నాయకులు ఉపేందర్‌గౌడ్, సొత్కు సుదర్శన్ పాల్గొన్నారు.

# నటన అంటే ఉద్యోగం కాదు..



ఇండస్ట్రీలో ఎప్పుడూ చర్చనీయాంశమైన అంశాల్లో వర్కింగ్ అవర్స్ ఒకటి. ఇటీవల దీపికా పదుకొణె వివాదం తర్వాత ఇది హాట్ టాపిక్‌గా మారింది. ఇప్పటికే పలువురు సెలబ్రిటీలు దీనిపై స్పందించి వారి అభిప్రాయాన్ని తెలిపారు. తాజాగా నటులు రానా, దుల్కర్ సల్మాన్‌లు వర్కింగ్ అవర్స్ గురించి మాట్లాడారు.8 గంటలు మాత్రమే వర్క్ చేయాలని కొందరి అభిప్రాయాలపై రానా  స్పందిస్తూ అన్ని రంగాల కంటే సినీ రంగం భిన్నమైనదని అన్నారు. "నటన అంటే ఉద్యోగం కాదు. ఇది లైఫ్‌స్టైల్ దీన్ని దైనందిన జీవితంలో అలవాటు చేసుకోవాలి. ఈ జీవనశైలిని పాటించాలా, వద్దా అనేది పూర్తిగా మీ నిర్ణయమే. ఎనిమిది గంటలు కదలకుండా కూర్చొని పనిచేస్తే అద్భుతమైన అవుట్‌పుట్ రావడానికి యాక్టింగ్ అనేది ప్రాజెక్ట్ కాదు. ఇక్కడ ప్రతి విభాగంలోనూ నటీనటులు భాగమైతేనే గొప్ప సన్నివేశాలు వస్తాయి. ఇన్ని గంటలే చేయాలి అని నిర్వచించడం కష్టం" అని రానా అన్నారు.దుల్కర్ స్పందిస్తూ.. మలయాళ చిత్ర పరిశ్రమలో వర్క్ నేచర్ గురించి ప్రస్తావించారు. "మలయాళంలో షూటింగ్ ప్రారంభించిన తర్వాత ఎప్పుడు పూర్తి చేస్తారో కూడా తెలియదు. కానీ, తెలుగులో నేను 'మహానటి' చేస్తున్న సమయంలో ఒక్కోసారి సాయంత్రం ఆరు గంటలకే ఇంటికి వెళ్లేవాడిని. ఇక తమిళంలో ఈ పరిస్థితి పూర్తి భిన్నంగా ఉంటుంది. అక్కడ రెండు ఆదివారాలు కూడా సెలవు ఇస్తారు. ఒక రోజు అదనపు షూటింగ్ కంటే.. రోజూ కొన్ని గంటలు అదనంగా పనిచేయడం సులువే కదా" అని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.



# ఈ సినిమా నచ్చకపోతే  క్షమాపణలు చెప్తా..

'సైక్ సిద్ధార్థ' చిత్రం హీరోగా తన సినీ ప్రయాణాన్ని మారుస్తుందని అన్నారు నటుడు శ్రీ నందు. ఈ సినిమా నచ్చకపోతే ప్రెస్‌మీట్ పెట్టి అందరికీ క్షమాపణలు చెప్తానన్నారు. ఇది తాను పొగరుగా చెప్పడం లేదని.. చాలా వినయంగా చెప్తున్నానని తెలిపారు. ఇది శ్రీనందు హీరోగా నటిస్తూ.. స్వయంగా నిర్మించిన సినిమా. వరుణ్ రెడ్డి తెరకెక్కించారు. శ్యామ్ సుందర్ రెడ్డి మరో నిర్మాత. యామిని భాస్కర్ కథానాయిక. ఈ సినిమా ఏషియన్ సురేశ్ ఎంటర్‌టైన్‌మెంట్స్ ద్వారా ఈ నెల 12న రానుంది. ఈ నేపథ్యంలోనే మంగళవారం హైదరాబాద్‌లో ట్రైలర్‌ని విడుదల చేశారు. శ్రీనందు మాట్లాడుతూ.. "ఈసారి విజయం మనదే. ఈ కథ ఇప్పుడున్న సమాజానికి, యువతకు కనెక్ట్ అయ్యేలా ఉంటుంది. ఈ ఒక్కసారి నాకొక ఛాన్స్ ఇవ్వండి. అందరూ థియేటర్స్‌కు వచ్చి సినిమా చూడండి" అని భావోద్వేగంతో కంటతడి పెట్టుకున్నారు.



# పదికి తొమ్మిది మంది మెచ్చుకున్నారు

"ఓ సినిమా చేస్తున్నప్పుడు హిట్టవుతుందా.. లేదా అని అందరికీ భయం వేస్తుంటుంది. కానీ, 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్ర విషయంలో 'ఇది మంచి సినిమా' అని వెంటనే తెలుసుకుంటారా.. లేక కాస్త ఆలస్యంగా తెలుసుకుంటారా అనేది చూడాలనిపించింది" అన్నారు కథానాయకుడు రామ్ పోతినేని. ఆయన.. భాగ్యశ్రీ బోర్సే జంటగా నటించిన ఈ చిత్రాన్ని పి.మహేశ్‌బాబు తెరకెక్కించారు. మైత్రీ మూవీ మేకర్స్ సంస్థ నిర్మించింది. ఉపేంద్ర కీలకపాత్ర పోషించారు. ఈ సినిమా ఇటీవల విడుదలైన నేపథ్యంలో మంగళవారం హైదరాబాద్‌లో థాంక్యూ మీట్ నిర్వహించారు.ఈ సందర్భంగా రామ్ మాట్లాడుతూ.. "చాలా రోజుల తర్వాత.. మంచి రివ్యూలొచ్చాయి. ఇది చాలా అందమైన సినిమా. పదికి తొమ్మిది మంది దీన్ని మెచ్చుకున్నారు. నాకైతే ఇది చాలా ప్రత్యేకమైన సినిమా. అంతర్లీనంగా ఓ మంచి సందేశమిస్తూ ప్రేక్షకుల్లో స్ఫూర్తిని రగిలించేలా ఉంటుంది. ఇంత మంచి చిత్రాన్ని ఇంకా జనాల్లోకి తీసుకెళ్లండని డిమాండ్ కనిపిస్తోంది. ఈవారం నుంచి ప్రచార కార్యక్రమాల్ని వేగవంతం చేస్తాం" అన్నారు. "మేమెంతో ప్రేమించి చేసిన చిత్రమిది. ఈ మంచి చిత్రాన్ని అందరికీ చేరువ చేయాలన్న ఉద్దేశంతోనే మేము టికెట్ రేట్లు కూడా పెంచలేదు. దీన్ని ప్రతిఒక్కరూ థియేటర్లలో చూసి ఆదరించాలని కోరుతున్నా" అన్నారు నిర్మాత వై.రవిశంకర్. ఈ కార్యక్రమంలో భాగ్యశ్రీ, మహేశ్‌బాబు, వివేక్ మెర్విన్ తదితరులు పాల్గొన్నారు.

# అలాంటి వారికి శిక్ష విధించాలి



ప్రస్తుతం అన్ని రంగాల్లోనూ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) వినియోగం ఎక్కువైంది. ఈ అధునాతన సాంకేతికతతో కొందరు అద్భుతాలు చేస్తుంటే.. మరికొందరు దుర్వినియోగం చేస్తున్నారు. కొందరిని టార్గెట్ చేసుకుని, ముఖ్యంగా సెలబ్రిటీల ఫొటోలు/ వీడియోలను అసభ్యకర రీతిలో ఎడిట్ చేసి, సోషల్ మీడియాలో పెట్టి పైశాచిక ఆనందం పొందుతున్నారు. దీనిపై ఇప్పటికే పలువురు హీరోయిన్లు స్పందించగా.. తాజాగా రష్మిక  గళం విప్పారు. మనుషుల్లాగా ప్రవర్తించని వారికి శిక్ష విధించాలంటూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. 'సైబర్ దోస్త్' ఖాతాను ట్యాగ్ చేశారు.

'ఏఐ అనేది అభివృద్ధికి ఊతంలాంటిది. కానీ,  మహిళలను లక్ష్యంగా చేసుకుని దీనిని దుర్వినియోగం చేస్తుండటం కొంతమంది వ్యక్తులలో నైతిక క్షీణతను సూచిస్తుంది. నిజానికి ఇంటర్నెట్  ప్రతిబింబంలాంటిది కాదని గుర్తుపెట్టుకోండి. ఏదైనా వక్రీకరించగలిగే కాన్వాస్ ఇది. గౌరవప్రదమైన, మెరుగైన సమాజం కోసం ఏఐని వినియోగిద్దాం. నిర్లక్ష్యాన్ని వదిలి బాధ్యత తీసుకుందాం" అని సూచించారు.

ఏఐ దుర్వినియోగంపై కొన్ని రోజుల క్రితం కీర్తి సురేశ్, గిరిజా ఓక్ తదితరులు మాట్లాడిన సంగతి తెలిసిందే. ఏఐ ఓ రకంగా వరమే అయినా మరో కోణంలో శాపంగా చూడాల్సి వస్తోందని కీర్తి ఆవేదన వ్యక్తం చేశారు. సోషల్ మీడియాలో తన మార్ఫింగ్ ఫొటో చూసి షాక్ అయ్యానని తెలిపారు.

# పుష్ప 2 జపాన్‌లో రిలీజ్



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా నటించిన రీసెంట్ సెన్సేషనల్ హిట్ చిత్రమే పుష్ప 2 ది రూల్. ఎన్నో అంచనాలు సెట్ చేసుకున్న ఈ సినిమా రికార్డులు పాతరేసింది. మేకర్స్ పాన్ ఇండియా భాషల్లో సినిమాని విడుదల చేయగా పార్ట్ 2 స్టార్ట్ చేయక ముందే ప్రపంచ వ్యాప్తంగా ఎన్ని వీలయితే అన్ని భాషల్లో రిలీజ్ చేస్తామని బన్నీ తెలిపాడు.అయితే ఈ సినిమాలో జపాన్ నేపథ్యం కూడా కీలకం అని అందరికీ తెలిసిందే. అయినప్పటికీ జపాన్ రిలీజ్ కి ఈ సినిమా నోచుకోలేదు. కానీ ఫైనల్ గా పార్ట్ 2 రిలీజ్ కి సిద్ధం అయ్యింది. మేకర్స్ జపాన్ వెర్షన్ ట్రైలర్ ని లాంచ్ చేసి అక్కడి రిలీజ్ డేట్ ని కూడా ఇచ్చారు. అక్కడ ఈ సినిమా వచ్చే ఏడాది జనవరి 16న విడుదల చేస్తున్నట్టు తెలిపారు.అంతే కాకుండా అక్కడ "పుష్ప కున్రిన్" అనే టైటిల్ పేరిట రిలీజ్ చేస్తున్నట్టుగా కన్ఫర్మ్ చేశారు. అసలే పుష్ప 2 లో అల్లు అర్జున్ ఎంట్రీనే జపాన్ లో ఉంటుంది. ఇంకా చాలా సీన్స్ మంచి కీలకంగా ఉంటాయి. సో పుష్ప 2 అక్కడ ఎలాంటి రికార్డ్స్ సెట్ చేస్తుందో చూడాలి.

# సీఎం సారూ... ఇటు చూడరూ..!

- ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభ
- మూడు నియోజకవర్గాల నుంచి జన సమీకరణ
- కోడ్ దృష్ట్యా పట్టణంలోనే అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- పంచాయతీ ఎన్నికల్లో పార్టీ మద్దతుదారులకు అండగా..

**నేడు ప్రజాపాలన, ప్రజా విజయోత్సవ సభ**



**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటన గురువారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో జరగనుంది. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో కోడ్ ను దృష్టిలో ఉంచుకుని గ్రామీణ ప్రాంతాల్లో ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు రద్దు చేసుకున్నారు. ఎన్నికలు లేని పట్టణ ప్రాంతాలకు సంబంధించి ఆదిలాబాద్ పట్టణ కేంద్రంలో పలు అభివృద్ధి పనులతో పాటు శంకుస్థాపన కార్యక్రమాల్లో సీఎం పాల్గొంటారు. అనంతరం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం ప్రసంగించనున్నారు. సీఎం పర్యటన ఏర్పాటులను బహిరంగ సభా స్థలికి మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రభుత్వ ముఖ్య సలహాదారు పి సుదర్శన్ రెడ్డి స్థానిక అధికారులకు కలిసి పరిశీలించారు.

**మూడు నియోజకవర్గాల నుంచి జన సమీకరణ..**
కాంగ్రెస్ ప్రజాపాలన వారోత్సవాల్లో భాగంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేసేందుకు ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ శ్రేణులు కసరత్తు చేస్తున్నాయి. అన్ని నియోజకవర్గాల నుంచి ముఖ్య నేతలు, కార్యకర్తలు సీఎం సభకు తరలి వెళ్ళే అవకాశం ఉంది. అయితే జన సమీకరణకు సంబంధించి ప్రధానంగా ఆదిలాబాద్, బోథ్ నియోజకవర్గాలకు పాటు, ఖానాపూర్ నియోజకవర్గంలోని కొన్ని మండలాల నుంచి జనాన్ని తరలించే ఏర్పాట్లు చేశారు.

**సీఎం శంకుస్థాపనలు.. ప్రారంభోత్సవాలు ఇవే!**
ఆదిలాబాద్ మున్సిపాలిటీ పరిధిలో యూఐడీఎఫ్ నిధులు రూ.18.70 కోట్ల వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు ఎదుట గల స్థలంలో రూ.1.75 కోట్ల వ్యయంతో మెప్మా ఆధ్వర్యంలో ఏర్పాటు చేయన్ను ఐఓసీఎల్ పెట్రోల్ బంక్‌కు భూమిపూజ చేస్తారు.
సీఎస్ఆర్ నిధులు కోటి రూపాయలతో రెండు ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, సదుపాయాల కల్పన.
నూతన కలెక్టరేట్ భవనం వద్ద రూ. 2.31కోట్ల వ్యయంతో 33/11 కేవీ సబ్‌స్టేషన్‌కు శంకుస్థాపన. పోలీస్ హెడ్ క్వార్టర్స్ ఎదురుగా రూ.2.60 కోట్ల వ్యయంతో నిర్మించిన డీఎస్పీ , సీఐ, ఎస్ఐ క్వార్టర్లు, రూ.11.93 కోట్ల వ్యయంతో నిర్మించిన ఏఆర్ డిఎస్పీ , ఆడ్మిన్ డీఎస్పీ, ఆర్ఐ, ఆర్ఎస్ఐ, ఏఆర్ఎస్ఐ, హెచ్‌సీ, పీసీ క్వార్టర్లను ప్రారంభిస్తారు. రూ.2కోట్ల వ్యయంతో సాత్నాల బస్టాండ్ సమీపంలో నిర్మించిన భరోసా సెంటర్‌ను అందుబాటులోకి తీసుకొస్తారు. ఆదిలాబాద్ పట్టణంలోని 160 ఎస్ఎల్ఎఫ్‌లకు , బ్యాంకు లింకేజీ ద్వారా రూ.19.69 కోట్ల చెక్కులను మహిళ సభ్యులకు అందజేయనున్నారు. పెట్రోల్ బంక్ ఏర్పాటుకు సంబంధించి ఐఓసీఎల్ ప్రతినిధులు%-% మెప్మా మధ్య ఎంఓయూ ఆర్డర్‌ను అందజేస్తారని కాంగ్రెస్ పార్టీ వర్గాలు వెల్లడించాయి.

**పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా..**
సీఎం పర్యటనను జిల్లా కాంగ్రెస్ శ్రేణులు పంచాయతీ ఎన్నికలకు ఉపయోగించుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థులను గెలిపించాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభలో పిలుపునిచ్చే అవకాశం ఉంది. పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతు ఇస్తున్న అభ్యర్థుల గెలుపు కోసం ఈ కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ప్రజలను ఓటు వేయాలని పిలుపు ఇవ్వనున్నారు.

## దివ్యాంగుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించాలి

**నిర్మల్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**



దివ్యాంగులను సమాజం ఆదరించాలని, వారిని ఎప్పుడు కూడా చిన్నచూపు చూడొద్దని, వారిని జనజీవన ప్రవంతిలో కలుపుకోవాలని, వారిలోని శక్తియుక్తులను, సృజనాత్మకతలను సమాజం వాడుకోవాలని మండల విద్యాధికారి పరమేశ్వర్ అన్నారు. అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా స్థానిక విలీన భవిత కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని దివ్యాంగులైన పిల్లలకు ప్రభుత్వం ద్వారా లభించనున్న వివిధ రకాల పథకాలను అవకాశాలను రిజర్వేషన్లను గురించి తెలియజేశారు. ఈ సందర్భంగా దివ్యాంగుల పిల్లలకు వివిధ పాటల పోటీలను నిర్వహించి బహుమతులను ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో సురేష్, ఎంపిఓ జ్యోతి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు త్రివేణి, విలీన భవిత కేంద్రం ఇన్స్ట్రక్టర్ సంధ్య రాణి పోషకులు విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సమన్వయంతో కేసులను పరిష్కరిద్దాం

**ఆదిలాబాద్, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**



సమష్టిగా, సమన్వయంతో కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి కృషి చేద్దామని జూనియర్ సివిల్ జడ్జిలు దివ్యవాణి, తేజస్విని అన్నారు. బుధవారం వారు ఆదిలాబాద్ కోర్టులో జూనియర్ సివిల్ జడ్జీలుగా బాధ్యతలు చేపట్టారు. అనంతరం బార్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయవాదుల పరిచయ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పెండింగ్ కేసుల పరిష్కారానికి న్యాయవాదులు సహకరించాలని కోరారు. బాధితులకు న్యాయం అందించడమే లక్ష్యంగా విధులు నిర్వహిద్దామన్నారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు, న్యాయవాదులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరిన లింగాయపల్లె ఏకగ్రీవ సర్పంచ్

**జన్నారం, డిసెంబర్ 3 (ప్రభాత సమాచారం)**
జన్నారం మండలంలోని లింగాయపల్లె గ్రామంలో ప్రజలందరూ ఏకమై కొత్తపల్లి వనితను ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఖానాపూర్ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ వారికి కండువా కప్పి సన్మానించారు. తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి పనులకు ఆకర్షితులై, విశ్వబ్రహ్మణ మండల అధ్యక్షుడు కడార్ల నర్సయ్య ఎమ్మెల్యే సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భర్త శ్రీనివాస్, ధనుష్, శ్రీనివాస్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

